జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, ఫిబ్రవరి 25, 2024 పేజీలు 07

# ఎన్నికల్లో బాధ్యతతో ఓటు వేయాలి

## అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలి

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : సామాజిక బాధ్యతతో అర్హులైన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ కళాశాల, విద్య సంస్థలలో చదువుతున్న 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయించాలని, మంచి వ్యక్తికి ఓటు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంబాసిడర్లు కృషి వలన 0.86 శాతం నుండి 3.85 శాతం వరకు యువత పేర్లు నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం 2.85 శాతం ఉందని, 4 శాతం వరకు నమోదుకు తీసుకురావాలని అన్నారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా మంచి వ్యక్తికి ఓటు వేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చరిత్ర, ప్రజాస్వామ్యంలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్యం పరిపుష్టి చేయాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. అర్హులైన వారి పేర్లను నమోదు చేయాలని అన్నారు. ఇంఛార్జి జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నడిచే విధంగా ఎటికల్ ఓటింగ్ జరిగే విధంగా పాటు పడాలని అన్నారు. అంతకుముందు స్వీప్ నోడల్ అధికారి కే.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని 28 డిగ్రీ, 75 జూనియర్ కళాశాలలు, 6 ప్రొఫెషనల్ కళాశాలల్లో అంబాసిడర్లను నియమించడం జరిగిందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటర్లు, కళాశాలల అంబాసిడర్లు , తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్

### టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కరీంనగర్, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 3 సంవత్సరాలకు సంబంధించిన ఇంజనీరింగ్ డిగ్రీ బిఎడ్ ప్రొఫెషనల్ కళాశాలకు సంబంధించిన 5500 కోట్ల పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో 2000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మిగతా 2లో..

# పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి



### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి యం. నాగైలేశ్వర్

### మార్చి 10న ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశానికి పోటీ పరీక్ష నిర్వహణ

### ఎస్సీ ఉద్యోగార్థులకు ఐదు నెలల పాటు ప్రత్యేక శిక్షణ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి – 24: ఎస్సీ స్టడీ సర్కిల్ నందు గ్రూప్ 1, ఇతర పోటీ పరీక్షల శిక్షణ కోసం ఆసక్తిగల ఎస్సీ అభ్యర్థులు మార్చి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి యం.నాగైలేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగుల కోసం 5 నెలల పాటు ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నామని , ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో మార్చి 6 లోపు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. గ్రూప్స్ ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ శిక్షణ కోసం అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ లోని స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుందని, మిగతా 2లో..

# సంతు గుర్తు రవిదాస్ మార్గంలో నడవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

### ఘనంగా సంతు గురు రవిదాస్ జయంతి



సిరిసిల్ల, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల మోచే సంక్షేమ సంఘు వారి ఆధ్వర్యంలో శ్రీ సంతు గురు రవిదాస్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ శ్రీ సంత్ గురు రాందాస్ బోధనలు ఎంతో గొప్పవని, సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి ఆదర్శంగా మిగతా 2లో..


यूनियन बैंक Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
వావిలాల శాఖ

**బంగారు ఆభరణముల వేలం ప్రకటన**

దిగువ తెలుపబడిన రుణగ్రహీతలు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వావిలాల శాఖ నందు బంగారు ఆభరణాల తాకట్టుపై ఋణము తీసుకొని నిర్ణీత గడువు నందు చెల్లించనందున అట్టి ఆభరణములను తేది: 29-02-2024 గురువారం రోజున మ॥ 3 గం॥లకు బహిరంగ వేలం వేసి అట్టి సొమ్మును వారి బకాయిలకు జమ చేసుకొనుటకు నిర్ణయించడమైనది.

| ఖాతా నెం. | రుణగ్రస్తుని పేరు | గ్రాస్ తూకం (Grams) |
|---|---|---|
| 061816530000609 | చాగంటి ప్రసాద్, ఇ.నెం. 2-95 వావిలాల జమ్మికుంట | 26.80 |
| 061816530000610 | చాగంటి కౌసల్య, ఇం.నెం. 2-95 వావిలాల జమ్మికుంట | 10.80 |
| 061816540000282 | ధార భవాని, ఇం.నెం. 1-50/4/ఎ వావిలాల జమ్మికుంట | 10.70 |
| 061816530000380 | ధార భవాని ఇం.నెం. 1-50/4/ఎ వావిలాల జమ్మికుంట | 21.90 |

**పాల్గొనే వారి యొక్క నియమ నిబంధనలు**

1) వేలం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వావిలాల శాఖ ఆవరణలో జరుపబడును.
2) ఏ కారణము చేత అయినా వేలం నిలిపివేయుట గాని, వాయిదా వేయుటకు గాని బ్యాంకు వారికి సర్వాధికారము కలదు.
3) అమ్మకం అత్యధిక బిడ్డరు పేరిట నిర్ధారించబడును. బిడ్డర్ బిడ్ వేసిన మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలెను.
4) వేలంలో పాల్గొనువారు తేది: 29-02-2024 గురువారం బ్రాంచ్‌లో 10,000 రూ॥ ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనగలరు.
5) వేలం బంగారు నగలు ఎలా ఉన్నవి అలా అనే షరతుపై నిర్ణయించబడును.
6) వేలం పాటలో పాల్గొనువారు ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఓటర్ ఐడి, ఆధార్) కలిగి ఉండవలెను.

గమనిక: ఖాతాదారు బ్యాంకుకు బకాయి పడిన మొత్తాన్ని ఇతర ఖర్చులతో సహా వేలం తేదికి ముందుగా చెల్లించి వారి ఆభరణములను పొందవచ్చును.

సం/- బ్రాంచి మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వావిలాల శాఖ
తేది: 23-02-2024

## పోటీ పరీక్షల శిక్షణ కోసం
# దరఖాస్తు చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి
ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయని, మొత్తంగా 33 శాతం సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు దివ్యాంగులకు రిజర్వ్ చేయబడ్డాయని, భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుందని అన్నారు. ఈ స్టడీ సర్కిల్లో ప్రవేశానికై అభ్యర్థులను పోటీ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అట్టి పరీక్షలో పాల్గొనేందుకు మార్చి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని, పోటీ పరీక్ష మార్చి 10, 2024 నాడు ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్టడీసర్కిల్ లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టడీసర్కిల్ పరిధిలో పరీక్షలో ఉత్తీర్ణత పొంది మెరిట్ సాధించిన 100 మందిని (రిజర్వేషన్లను వర్తింపజేస్తు) శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరుగుతుందని , మార్చి 18 నుంచి మొదలై ఆగస్టు 17 వరకు 5 నెలల పాటు శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికెట్, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://tsstudycircle.co.in నందు మార్చి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిలు
# వెంటనే చెల్లించాలి

మొదటిపేజీ తరువాయి
తర్వాత విద్యార్థులకు నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసినందుకుగాను తగిన మూల్యాన్ని చెల్లించుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5500 కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలు ఉండడం జరిగిందని,ఈ బకాయిల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే బడుగు బలహీన పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో ఉన్న అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక అద్దెలు కూడా కట్టలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతే రాజిరెడ్డి,అంజల్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ పటేల్,రాష్ట్ర కార్యనిర్వాన కార్యదర్శి పటోళ్ల మహిపాల్ రెడ్డి, నిజామాబాద్ టిఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ యూసప్ బిన్ అబుద్,రాష్ట్ర నాయకులు అవ్వత్ నాయకులు రాజు సందీప్ నవీన్ వసంత్ ప్రదీప్ సంతోష్ నితిన్ లు పాల్గొన్నారు.

# స్వీప్ సమీక్షా సమావేశం



జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 24: రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రామగుండం నియోజకవర్గంలో ఓటర్ శాతం పెంచుటకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అధ్యక్షతన శనివారం ఎన్.టి.పి.సి. మిలీనియం హాలులో బి.ఎల్. ఓ. సూపర్వైజర్లకు, డిగ్రీ పీజీ మెడికల్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ లతో స్వీప్ యాక్షన్ ప్లాన్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం, అంతర్గాం తహసిల్దార్ కుమారస్వామి, రామ్మోహన్ అంతర్గాం, పాలకుర్తి ఎంపీడీవో అలీమ్, శశికళ, డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నను దర్శించుకున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**6 గ్యారంటీల అమలుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో ను విడుదల చేయాలి**





కోనరావుపేట ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయి పేటలో గ్రామంలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల కోడ్ ను సాకుగా చూపిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేయద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేక జీవోను విడుదల చేయాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కు పగుళ్లు వచ్చాయనే సాకుతో ఈ యాసంగి సీజన్లో గోదావరి నీళ్లను ఇతర ప్రాజెక్టులోకి ఎత్తిపోయకపోవడంతో రైతులు పంటల సాగును తగ్గించారని, సాగు చేసిన పొలాలు కూడా నీళ్లు అందకపోవడంతో ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతో బండి సంజయ్ బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురాని బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సబబు కాదన్నారు. మతాన్ని అడ్డుగా పెట్టి ప్రజల్లో అల్లకాలలో సృష్టించి ఓట్లను దండుకోవడమే బండి సంజయ్ కి పనిగా మారిందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చలిమెడ లక్ష్మీనరసింహారావు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మార్చి 3న యాంటీ డ్రగ్స్ అవగాహనకై 5కె రన్

**సిరిసిల్ల డిఎస్పీ భీంశర్మ**



సిరిసిల్ల, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రంలో యాంటీ డ్రగ్స్ అవగాహనకై 5కె రన్ నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల డిఎస్పీ భీంశర్మ తెలిపారు. శనివారం రోజున సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయంలో యాంటీ డ్రగ్స్ అవగాహన 5కే రన్ పోస్టర్ ను పోలీస్ అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. 5కే రన్ లో పాల్గొనే వారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లాలో 5కే రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు, యువతి, యువకులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు పాల్గొని 5కె రన్ ను విజయవంతం చేయాలని డిఎస్పీ కోరారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ యువత మంచి భవిష్యతుకై గంజాయి, మతుపదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో మాధకద్రవ్యాలు, గంజాయ నిర్మూలనకు పోలీస్ వారు తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై గంజాయ రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్ సిఐలు రఘుపతి, సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## సంతు గురు రవిదాస్ మార్గంలో నడవాలి

మొదటిపేజీ తరువాయి..
నిలుస్తాయని అన్నారు. సామాజిక విభజనను తొలగించడం కోసం, వ్యక్తిగత ఆధ్యాత్మిక స్వేచ్ఛ సాధనలో ఐక్యతను ప్రోత్సహిస్తూ ఎన్నో పద్యాలు, గేయాలు, బోధనల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించారన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే అలాంటి గొప్ప వ్యక్తి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సిరిసిల్ల మోచే సంక్షేమ సంఘంకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిత్యం వారి అనేక కార్యకలాపాలలో భాగంగా ఇంటి నుండి బయలుదేరే క్రమంలో ఉపయోగించే పాదరక్షకాలను తయారుచేసి అన్ని వర్గాల ప్రజల కు పాదరక్షలను అందిస్తు, ప్రజా ఆరోగ్య రక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న మోచే కులస్తుల సేవల ఎంతో గొప్పవని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వారి సేవలను పొందుతున్నామని వారిని గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శ్రీ సంతు గురు రవిదాస్ మహారాజు బోధనలకు అనుగుణంగా వారు చూపించిన మార్గంలో సమాజ శ్రేయస్సు కోరి వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజంలో మిగతా సంఘాల వారికి ఆదర్శంగా నిలిచేలా సిరిసిల్ల మోచే సంక్షేమ సంఘం వారు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శప్రాయులుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోచే సంక్షేమ సంఘం సిరిసిల్ల అధ్యక్షులు ఓటారికారి దేవరాజు, ఉపాధ్యక్షులు కావల్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, మోచే కుల పెద్దలు, శ్రీ సంతు గురు రవిదాస్ మహారాజ్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు
# దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**విద్యార్థులకు పండ్లు స్వీట్లు నోట్ బుక్స్ పంపిణీ..**



ముత్తారం ఫిబ్రవరి ,24 (ప్రజా జ్యోతి) ముత్తారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు స్వీట్లు నోట్ బుక్స్ పెన్నులు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అడుగు జాడల్లో కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు మంథని నియోజకవర్గంలో తండ్రి మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు పేరిట అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్నారని, అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బుచ్చం రావు, బక్కతట్ల కుమార్,ఆనంద్, లక్ష్మన్, విజయ్, రత్నాకర్, కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గన్నారు.

# నిరాశ్రయులకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఆర్థిక సహాయం




పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 24: పెద్దపల్లి పట్టణం లోని హనుమాన్ నగర్ లో దారవేని రవి నివసిస్తున్న ఇల్లు గత బుధవారం రోజు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో స్పందించిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారు వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలనే ఆలోచనతో పాఠశాల విద్యార్థులకు సమాచారం ఇవ్వగా విద్యార్థులు స్పందించి సేకరించిన రు. 5000 లను ఈ రోజు నిరాశ్రయులైన నిరుపేద దంపతులు రవి – రాజేశ్వరి లకు విద్యార్థుల చేతుల మీదుగా పాఠశాల ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు పూర్తిగా కాలిపోయి నిలువ నీడ లేకుండా పోయిన దారవేని రవి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఒక ఆలోచనతో విద్యార్థులు రు. 5000 సేకరించడం వారి సేవా గుణాన్ని తెలుపుతుందని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, రజియుద్దీన్, పిఇటి స్రవంతి పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలు
# సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత**

కరీంనగర్, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లాలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ఎంఎల్హెచ్పి డాక్టర్లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో అమలవుతున్న, అన్నీ ఆరోగ్య కార్యక్రమాలపై సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. నూటికి, నూరు శాతం గర్భిణీల నమోదుచేసి, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు అయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. అన్నీ ఆరోగ్య కార్యక్రమాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఎండకాలం ప్రారంభమైనందున, వడదెబ్బ తగలకుండా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధి హామీ కూలీలకు, తగినాన్ని వోఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. వడ దెబ్బకు గురైన వాళ్ళని త్వరగా గుర్తించి, చికిత్స అందించాలని సూచించారు. మార్చి 3న పల్స్ పోలియో నిర్వహించడానికి, సిబ్బందిని గుర్తించి శిక్షణ నిర్వహించాలని సూచించారు. 0–5 సంవత్సల పిల్లల యొక్క జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో డిఐఓ డా. సజీదా అతహరి, పిఓ. ఎంసీహెచ్ డా. సనా జవేరియా, డెమో సిహెచ్ రంగా రెడ్డి, డీపీవో రవీందర్, పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంఎల్పిహెచ్ డాక్టర్లు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ కి సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి కమిషనర్ గా ఇటీవల నియామకం అయినా తోగిటి మోహన్ ను ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జన సమితి నాయకులు పసునూరి శ్రీనివాస్ సన్మానించారు. శనివారం మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ ని కలసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సజ్జనపు కృష్ణనంద్, బొడ్డు సుధాకర్, చాట్ల గణేష్, గంటా ప్రవీణ్ రావు, రాపెల్లి సత్యం, పాలేపు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మి నరసింహ స్వామి బోయవాడ దేవస్థానంలో 29వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణములో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బోయవాడ దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ 29వ వార్షికోత్సవ పురస్కరించుకొని మూడు రోజులపాటు స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయము లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యేక అభిషేకం అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో ప్రజలు పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పర్మి నర్సయ్య, ఆర్మూర్ నరేందర్, తోపారం రాజేందర్ ,ప్రోహార్ హేమాచందర్, పల్లికొండ రాజు, ఎల్ఐసి పురుషోత్తం, నరేష్, రంజిత్ తదితరులు భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

### మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి): మెట్ పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా భాద్యతలు స్వీకరించిన టి మోహన్ ను శనివారం మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ –ఏ– ఇస్లామియా అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం షబీబరాత్ పురస్కరించుకుని పట్టణంలోని అన్ని మస్జిద్ చుట్టుపక్కల అలాగే కబ్రస్తాన్లో అదనపు లైట్లు బిగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీలు ఉపాధ్యక్షులు ఫారుక్ అలీ మిర్జా, మహమ్మద్ షకీల్, మహమ్మద్ సాజిద్, రహీముద్దీన్, సమియోద్దీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ సభా సంఘానికి సన్మానం

### సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సభ్యులుగా సభా సంఘం శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మూసి వేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించింది ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు కండువాతో రైతు కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారావు కమిటీ ముందు మాట్లాడుతూ గత పది మాసాలుగా తాము ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని గ్రామాల రైతులు ప్రజలను కలుపుకొని ప్రతి నెల 22 తారీఖున ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించి నిరసన తెలియజేస్తున్నామని అప్పటినుండి తాము ఫ్యాక్టరీ మూసి వేసిన దానికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరిస్తున్నామని జువాడి కృష్ణారావు సభా సంఘానికి తెలియజేశారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం సభా సంఘాన్ని నియమించడం ఆ సభా సంఘం ఈరోజు బోధన్ ఫ్యాక్టరీని సందర్శించడం వచ్చే నెలలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని కూడా సందర్శించనుండడం పట్ల గత ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తుందని నమ్మకం తమకుందని కృష్ణారావు అన్నారు. వచ్చే నెలలో కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని కూడా సభా సంఘం సందర్శించనిందని కృష్ణారావు తెలిపారు



కృష్ణారావు వెంట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, పుండ్రా శ్రీనివాసరెడ్డి, వెంకట్ రెడ్డి, పరుమండ్ల సత్యానారయణ, షెక్ మహమ్మద్, డబ్బా రమేష్, అడేపు రమణ లతో పాటు తదితరులు తదితరులు ఉన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు

మల్లాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ఇందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు శనివారం నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం రత్నాపూర్, పాతదామరాజు పల్లి గొర్రెపల్లి, వేంపల్లి గ్రామాల్లోఇటీవల మంజూరైన ఎం జి ఎన్ ఆర్ ఇ జీ ఎస్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించిన అనంతరం పత్రిక విలేకరులతో



మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సంపూర్ణ సహకార అందిస్తున్నారని అలాగే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిసహకరిస్తున్నారని వారికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సిపారసుమేరకు ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో మంజూరైన నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్లనుడ్రైనేజీ లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని కోరారు. మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఏల్లాల జలపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు గంగారెడ్డి, నారాయణ ,రాజారెడ్డి, చల్ల లింగం, మాజీ సర్పంచ్ మిట్టపెల్లి జలపతి రెడ్డి, అరికెల గంగారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతు శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నానం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోచి కులదైవం సంతు రవిదాస్ 647వ జయంతి వేడుక



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి) మోచి కులస్తుల కుల దైవం సంతు రవిదాస్ స్వామి 647 వ జయంతిని పురస్కరించుకొని స్వామి సంతు రవిదాస్ చిత్రపటంతో శనివారం పట్టణంలోని పలు వీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. 14.వ శతాబ్దం నాటికి భారతదేశంపై రాజులు అక్రమంగా దిగారు. బలవంతపు మతమార్పిడు జరుగుతున్న కాలంలో హిందూ

### పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన మోచి కులస్తులు

సమాజం కులం పేరుతో అసమానతలు అంటరానితనం తీవ్రంగా ఉన్న రోజులవి అటువంటి సమయంలో కీర్తి శకం 1377 లో కాశీ వద్ద ఉన్న సిర్ గోవర్ధనపురంలో మాఘ పూర్ణిమ రోజున జన్మించిన సంతు రవిదాస్ తన భక్తి గీతాలతో భక్తి ఉద్యమానికి తెరదీసి ఎందరినో ఆధ్యాత్మిక మార్గంలో నడిపించారు. భక్తి భావనలో తన కవిత్వంతో తన పాటలతో మన దేశానికి ప్రపంచానికి దిశ నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం అధ్యక్షులు చింత కింది భూమయ్య, కొండేపు దశరథము, బైరి రాజేశ్వర్, బైరి రాము, బోర్రోల్ల చందు, కొండ్లెపు శ్రీనివాస్ ,చింతకింది అంజయ్య, నారాయణ , సాయిలు , బైరి రాములు సంఘ సభ్యుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయికి విరాళంఅందచేత

### యూత్ టీవీ సీఈఓ పాడి ఉదయనందన్ రెడ్డి

వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24) బ్రాహ్మణపల్లి శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, సహిత పోచమ్మ దేవతా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి అక్షరాల ఇరువై ఐదు వేల రూపాయలను విరాళంగా మహోత్సవానికి అందజేశారు అలాగే బ్రాహ్మణపల్లి గ్రామమాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, గ్రామస్తులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలోబ్రాహ్మణ పల్లి మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య ,ముడికకుమార్,అమ్ముల రాజు,మహ్మద్ హకీమ్,రెడ్డి శరత్ రెడ్డి,మండల కొమురయ్య,గాజుల రాము,కడా రాజకొమురయ్య, బినవేన రాజయ్య,ఏడెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు భూమి పూజ

### గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తాం జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి: మండలంలోని పాత ధామ్ రాజ్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి నాలుగు లక్షలతో సిసి రోడ్డులు, మూడు లక్షల డ్రైనేజ్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు భూమి పూజ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరంలో నడిపిస్తామన్నారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి ఎల్లాల జలపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మరిపెల్లి సత్తెమ్మ–మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజారెడ్డి, జిల్లా నాయకులు కొత్తూరి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బోయిని హన్మాండ్లు, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, కొత్తూరి రాజారెడ్డి ,సామ రాజారెడ్డి చిన్నారెడ్డి గడ్డం నరేష్ ,గడ్డం రాజేందర్,ఆరెళ్ల ఎల్లా గౌడ్ ఆడెపు వెంకటేష్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఆడెపు గంగాధర్, ప్రసాద్ ఇటిక్యాల వినోద్ పల్లపు రాజేష్ కొత్తూరి రాజేందర్,చిన్న పెద్ది రాజం, ఇస్మాయిల్, రవి, సహదేవ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు

మంథని ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) మంథని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు మంథని అంబేడ్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు,ఎంపీపీ కొండ శంకర్, కిషన్ జీ, ఐలి శ్రీనివాస్,మంథని సత్యం,మహిళ నాయకురాలు మారుపక నిహారిక-నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తేజస్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్ల పంపిణీ



కోనరావుపేట ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కరీంనగర్ తేజస్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం అందజేసిన పరీక్ష ప్యాడ్ లను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా తేజస్ డిఫెన్స్ అకాడమీ క్యాంపస్ ఇంచార్జి గోర్రే మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి, 10/10 జి.పి.ఎ సాధించి, పాఠశాలకు 100% ఉత్తీర్ణతను తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరాజు, పద్మ,తేజ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యదర్శి అక్బర్ కు ఘన సన్మానం

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : బుగ్గారం మండల కేంద్రానికి గ్రామపంచాయతీ కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన అక్బర్ ను శనివారం మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, మాజీ ఉపసర్పంచ్ నగనూరి రామకృష్ణ గౌడ్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు. కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడిమ్యాల తిరుపతి, చెట్టుపెల్లి ప్రభాకర్, నక్క శంకర్, ఎండి అబ్దుల్ అజీజ్, నగునూరి రాజశేఖర్, నగునూరి మూర్తి, జక్కుల బక్కన్న, కొమ్ము సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మార్చి 3 నుంచి మార్చి 5 వరకు ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ అధికారులు సమన్వయంతో పని చేసి 0-5 సంవత్సరాల లోపు ప్రతి పిల్లవానికి పోలియో చుక్కలు వేయించాలి**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి – 24: పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయు కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని, తదుపరి రెండు రోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వేయాలని, జిల్లాలో వంద శాతం 0–5 చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. జిల్లాలో మార్చి 3 నుంచి మార్చి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, జిల్లాలో 62 వేల 700 మంది 0–5 వయసు గల పిల్లలు ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో 400 పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు, పోలియో చుక్కలు కార్యక్రమం లో పాల్గొనే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లకు త్రాగునీరు, భోజన సదుపాయం మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పల్స్ పోలియో చుక్కలు వేయుటకు బస్టాండ్లు, రైల్వే స్టేషను, ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో టాం-టాం ద్వారా పోలియో కార్యక్రమం నిర్వహించే తేదీలు, బూత్ వివరాలు ప్రజలకు తెలియ జేయాలని, మైక్ ల ద్వారా గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం మార్చి 3న ఆదివారం ఉన్నందున పోలియో బూత్ లను ముందుగానే సిద్ధం చేసి బూత్ లలో నీటి వసతి, కుర్చీలు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ, గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో ఎక్కడెక్కడ బూత్ లు ఏర్పాటు చేశారనే సమాచారాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ ఇతర రద్దీ ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్ లను ఏర్పాటు చేసి బూత్ వివరాలు, తేది, సమయం అన్ని వివరాలను తెలియపరచాలని అన్నారు. ఎస్.ఎచ్.జి గ్రూప్ ల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఐదేలల్లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించాలని, పిల్లల తల్లితండ్రులకు పోలియోపై అవగాహన కల్పించి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో అర్హత గల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధు మోహన్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ వేణు మాధవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపా బాయ్, టిఎస్ ఆర్టిసి అధికారులు కె.ఆర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాజగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

**వన దేవతలను వేడుకున్న ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు మమత**

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : రెండవ ఏఎన్ఎంలుగా గత 16 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించికోకుండా నిర్లక్ష్యం చేసిందని మీరైనా కనికరించి పరిష్కారం అయ్యేలా చూడాలని రెండో ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు పడాల మమత వన దేవతలను వేడుకున్నారు. మొదటి ఏఎన్ఎంలతో సమానంగా 16 ఏళ్లుగా రెండవ ఏఎన్ఎంలు పనిచేస్తున్న గత ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులర్ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని మీరు మా ఉద్యోగాలను రెగ్యులర్ చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాలు సహకరించేలా మమ్మల్ని దీవించాలని పడాల మమత శనివారం మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని విజ్ఞప్తి చేశారు. రెండవ ఏఎన్ఎం, యూపిహెచ్సి, కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 6 వేల మంది ఏఎన్ఎంల సమస్యలను పరిష్కారించాలని మొక్కుకున్నారు. గత ఏడాది జూలై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్



రద్దు చేసి ఉద్యోగాలను పెంచి రెగ్యులర్ అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వానికి తమ ద్వారా వేడుకున్నానని మమత చెప్పారు. అలాగే వివిధ ప్రాంతాల్లో కొలువు దిరిన "వనదేవతలకు" మమత ప్రత్యేక పూజలు చేసి దివించాలని కోరారు. మమత వెంట జిల్లా అధ్యక్షురాలు చిలుకమ్మ, వసంత, మేరీ, జయప్రద, సుప్రియ, శైలజ, రాధ, విజయలక్ష్మి, నీరజలున్నారు.

# రమణీయం.. శ్రీవారి కళ్యాణం

**జనసంద్రంగా మారిన ఆలయం. వేడుకల్లో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్, చలిమెడ లక్ష్మి నరసింహారావు.**

కథలాపూర్, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు.. తాండ్రియాల శ్రీవారి కల్యాణోత్సవం నేత్రపర్వంగా సాగింది. ప్రతి యేటా మాఘ పూర్ణిమ రోజున రమణీయ మహోత్సవాన్ని భక్తి పారవశ్యం నడుమ జరిపిస్తారు. ముందుగా శ్రీదేవి, భూదేవిని పట్టువస్త్రాలను సమర్పించి, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపి హారతులు ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో ఉత్సవమూర్తులను ముస్తాబుచేసి మేళ తాళాలమధ్య కల్యాణ కట్టపై కొలువుంచారు. అనంతరం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం తదితర కార్యక్రమాలను నిర్వహించి కల్యాణతంతును ప్రారంభించారు. యజ్ఞోపవీతం, రక్షాబంధనం, శుభముహుర్తాన స్వామి, అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం పెట్టి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తదుపరి మాంగళ్యధారణ, తలంబ్రాలను వేద పండితుడు అర్చకులు సీతారాం వేద మంత్రోచ్చరణ మధ్య శ్రీవారి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆలయ కమిటీ, గ్రామస్థులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్పల్లి వినోద్ కుమార్, వేములవాడ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి చలిమేడ లక్ష్మి నరసింహారావు స్వామి వారిని దర్శించుకున్నారు. దీంతో పాటు పోతారం లక్ష్మి నరసింహాస్వామి, కలికోట వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్, మాజీ సర్పంచి గంగ ప్రసాద్, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, కాంగ్రెస్ నాయకులు తొట్ల అంజయ్య, భైర మల్లేష్, దేవయ్య, కృష్ణ చారీ, గంగాధర్, శ్రీహరి, శ్యామ్, సంతోష్ తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసమే బీజేపీ డ్రామా

**జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత - సురేష్**

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసమే బీజేపీ డ్రామా ఆడుతోందని జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత - సురేష్ అన్నారు. ఎమ్మెల్సీ కవితను రాజకీయంగా బద్నాం చేసి, లబ్ధిపొందాలన్నదే బీజేపీ లక్ష్యమని, ఎమ్మెల్సీ కవిత నిందితురాలు కాదని, కేవలం బాధితు రాలు మాత్రమే అని, బీజేపీ అడుగులకు మడుగు లొత్తక పోతే కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారని, వారి బెదిరింపులు బీఆర్ఎస్ కు కొత్తకాదని, ధైర్యమే మా ఆయుధమని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ బీజేపీ తెలంగాణలో గెలిచే పరిస్థితి లేదన్న విషయాన్ని గుర్తించి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కుట్రలకు తెరలేపిం దన్నారు. లేని లిక్కర్ స్కామ్ పేరిట ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్సీ కవితను ఇబ్బందిపెట్టిన బీజేపీ ఎన్నికల తరుణంలో మరోసారి సీబీఐ విచారణ పేరిట సీఆర్పీసీ 41 నోటీసులంటూ బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తుం దన్నారు. బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకు లపై, ప్రజాప్రతినిధులపై వేదింపు చర్యలకు పాల్పడు తూనే ఉందన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలపై కేసులు నమోదు చేయడం, తమ అధీనంలో ఉన్న కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరీ, సీబీఐ, ఇంటలీజెన్స్, ఇన్కం టాక్స్ లాంటి సంస్థలను ఉసిగొల్పు తూనే ఉందన్నారు. ఆప్ పార్టీకి చెందిన ఢిల్లీ ముఖ్యమంత్రి బీజేపీ ప్రభుత్వంకు కొరకరాని కొయ్యగా మారాడని, బీజేపీ చెప్పినట్లు వినడం లేదన్న కసితోనే ఆయనపై ఇప్పటికి ఆరుసార్లు ఈడీ విచారణ నోటీసులు ఇచ్చారన్నారు. ఆప్ పార్టీ ఒక్కటే కాదు, దేశంలో ఏ పార్టీ బీజేపీ అసంబద్ధ విధానాలను, పాసిజాన్ని ప్రశ్నించినా వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు సర్వసాధారణం అయ్యాయన్నారు. బీజేపీ ప్రభుత్వం చెప్పినట్లు విన్నవారిపై ఎంత పెద్ద ఆరోపణలు ఉన్నా వారిపై కేంద్ర ప్రభుత్వ సంస్థలు దాడులు నిర్వహించవని వసంత విమర్శించారు. లిక్కర్ స్కామ్ విషయంలో ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఈడీ ముందు హాజరై అన్ని వివరాలు తెలియజేసిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఫోన్లు ధ్వంసం చేశారన్న పుకార్లు పుట్టించి బద్నాం చేశారని, అయినా



కవిత సెల్‌ఫోన్లు దర్యాప్తు సంస్థలు అప్పగించి తన నిజాయితీని ప్రదర్శించా రన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన ప్రాథమిక హక్కులకు అనుగు ణంగా విచారణ నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయిం చారని, కోర్టులో ఆ అంశం ఉండగానే బీజేపీ ప్రభుత్వం ఈ సారి ఈడీకి బదులుగా సీబీఐని ఉసిగొల్పడం విడ్డూరంగా ఉందన్నారు. స్వేచ్ఛను కోరేవారు, లౌకిక వాదాన్ని, ప్రజాస్వా మ్యాన్ని కోరేవారందరు బీజేపీకి శత్రువులే అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రయోజనం పొందాలన్న తప్పుడు ఉద్దేశంతో కేంద్ర దర్యాప్తు సంస్థలతో ఇబ్బందులు పెట్టాలన్న బీజేపీ ఆలోచనలు తెలంగాణలో నడువవు అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి బెదిరింపులు వేలకొద్ది ఎదుర్కొ న్నామని, ఇప్పుడు సైతం బీజేపీ ప్రభుత్వ బెదిరింపులకు, హూంకరింపులకు భయపడం అన్నారు. తలవచ్చే ప్రసక్తి లేదని, బీజేపీ ఆరోపణలకు తెలంగాణ ప్రజాక్షేత్రంలోనే సమాధానం చెబుతామన్నారు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని, రాజకీయ లబ్ధిపొందాలనే ఆలోచనను ఇప్ప టికైనా బీజేపీ విడనాడాలన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి వారి కళ్యాణం

**ఘనంగా స్వామి వారి పల్లకి సేవ**
**భక్తులకు అన్నదానకార్యక్రమం**

ట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కేశాపూర్,కోజన కొత్తూర్ గ్రామలలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర తో పాటు స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. శనివారం ఉదయం మల్లికార్జున స్వామి పల్లకి ఊరేగింపు గా వెళ్లి వీరన్న గుట్ట వద్ద తలంబ్రాలు కలుపుకొని మళ్ళీ పల్లకిలో మల్లికార్జున దేవ స్థానానికి వచ్చి మల్లికార్జున స్వామి, మాందాలమ్మ, కేతమ్మతో కళ్యాణం జరుపుతున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రజలందరూ బోనాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి కోడే మొక్కలు, బెల్లంతో తులాభారం సమర్పించి రాత్రి 10 గంటలకు రథయాత్ర జరగనుందన్నారు. ఆదివారం ఉదయం అన్నదానం, రాత్రికి రథయాత్ర జరుగుతుందన్నారు. సోమవారం రాత్రికి మల్లన్న ఒగ్గు కథ జరిగి అగ్గిగుం డాలు జరుగుతాయని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రొట్టె కిషన్ శర్మ,మాజీ సర్పంచ్ లు దాసరి పోశెట్టి,అపుల మహేష్, మాజీ ఉప సర్పంచ్ లు మనోహర్,నల్ల రామ్ రాజ్,నల్ల రమేష్, నాయకులు బోనగిరి భూమేష్ ,నల్ల వెంకట్ గౌడ, రమేష్ ,దాసరి అనంత్, ఒగ్గు కళాకారులు వంజరి నాని, కరిపే రవి, రత్నాల పోశెట్టి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా పోటీల ప్రారంభం

ఇల్లంతకుంట ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ) మండలం లోని గాలిపల్లి గ్రామంలో ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడల పోటీ కార్యక్రమాన్ని జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారు ఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాల న్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించు కోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.గ్రామీణ క్రీడలైన కబడ్డీ,వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు సింగిరెడ్డి శ్యామ లాదేవి సుధాకర్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పావని, ఈతరం యువజన సంఘం అధ్యక్షులు నరేష్, మాజీ సర్పంచ్ అరకుటి విజయలక్ష్మి మల్లేశం మాజీ ఎంపీటీసీ కేశవేణి రాజేశం. రిటైర్డ్ ఎంఈఓ బాల నాగచారి, నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, సుదగోని శ్రీనివాస్ గౌడ్, కేశవేణి శ్రీనివాస్ ,రమణారెడ్డి ,మాధవ రెడ్డి, మహిపాల్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి, నారాయణ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ రెడ్డి, పులి మధు గౌడ్ ,సంతోష్, అరుణ్ ఈతరం వ్యవస్థాపక అధ్యక్షులు ఎంద్ర నారాయణ ,పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులకు ఘన సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని వాసవి దేవాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబులను సభ్యులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శి ఎలిమి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిటిమెల్ల శ్రీనివాస్, నిర్మాణ కమిటీ సభ్యులు పుల్లూరి శ్రీనివాస్ లను వాసవి ఫ్యామిలీ కిట్టి సభ్యులు సన్మానించారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కిట్టి సభ్యులు వెలగందుల తిరుపతి, ఎలిమి రవి, చిటిమెల్ల శ్రీనివాస్, పుల్లూరి శ్రీనివాస్, మంచాల రాజకుమార్, బండారి వెంకటరమణ, కస్తూరి జనార్ధన్, పడమటింటి శ్రీనివాస్, పోతునూరి రాజశే ఖర్, ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.




## జాతర సేవలో ఎన్ఎస్ఎస్ అభినందించిన ఎస్సై సందీప్

కొడిమ్యాల,ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి):జాతరలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడడంలో వీరి పాత్ర కీలకమైంది.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి జాతరలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోలీస్ వారి సౌజన్యంతో జాతరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగ కుండా క్యూలైన్ లో,గర్భగుడిలో ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోతరవేని తిరుపతి తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో సామాజిక భావం పెంపొందించుటకు జాతరలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా జాతరలో సేవలను అందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను స్థానిక ఎస్సై సందీప్ అభినందించారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం

**విశేష సంఖ్యలో హాజరైన భక్తులు**



మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాఘ మాసం పౌర్ణమి తిథి రోజున సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఎంతో శ్రేయస్కారం. ప్రతినెలా పౌర్ణమి రోజున ఇక్కడి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున కీర్తిశేషులు మహావాది నరసయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మహావాది సరోజిని దేవి, సుధీర్, సతీష్, విజయ్ లు ఈ అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు సాయిబాబా కు హారతి మంత్రపుష్పం అనంతరం అభిషేకం ఆలయ అర్చకులు వోజ్జల సీతారాం, రామడుగు శ్రీనివాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ - సత్యనారాయణ అన్ని రకాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



కథలాపూర్, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): మండలంలోని చింతకుంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచి భైర హేమలత మల్లేష్ భూమిపూజ చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరుతో శివాలయం వద్ద డ్రైనేజీ నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఉప సర్పంచి లోక నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్నారై, భైర దేవ్ యాదవ్, గాజ ప్రభాకర్, కట్ట శంకర్, మహేష్ తదిత రులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి పార్లమెంట్ ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి



మల్యాల, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వేద పండితులు అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ ఆలయ అధికారులు పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న సొమ్ము ఉద్యోగి చేతివాటం



మల్యాల, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో 15 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న శ్రీనివాసచారి సుమారు 37 లక్షల 80 వేలు సొంతానికి వాడుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ఇప్పటికే పలువురు ఉద్యోగులు హుండి లెక్కింపుల్లో నగలు కాజేస్తూ దొరికిన ఘటనలు మరవక ముందే.తాజాగా శ్రీనివాస్ చారి ఘటనతో ఎన్నో సందేహాలు తలెత్తుతున్నాయి. సదరు ఉద్యోగికి నోటీసు జారీ చేసి పూర్తి విచారణ జరిపి అనంతరం శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## మంత్రి పొన్నంను కలిసిన కొండూరు గాంధీ



గంభీరావుపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం లింగన్నపేట బ్రిడ్జి త్వరగా నిర్మించాలని, అలాగే కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 9వ ప్యాకేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండూరు గాంధీ.

# ఆరు గ్యారంటీలు" అమలయ్యేలా దీవెనలుండాలి

**"మేడారం" అమ్మవార్లకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర శోభారాణి పూజలు**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరమయ్యేలా ఆశీర్వదించండి**

**జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి వన దేవతలకు విజ్ఞప్తి**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి సమ్మక్క-సారలమ్మలను వేడుకున్నారు. శోభారాణి ఆదివారం మేడారంలో వన దేవతలైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని పూజలు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్ని ఏర్పాట్లు చేసిందని శోభారాణి గుర్తు చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడంతో పాటు, తెలంగాణా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వానికి నిధుల కొరత లేకుండా చూడాలని అమ్మవార్లను కోరారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి, రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా దీవించాలని శోభారాణి సమ్మక్క, సారక్కలను వేడుకున్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వన దేవతలకు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు జర్నలిస్టుల రక్షణ చట్టం ప్రభుత్వం తీసుకువచ్చేలా జరనిస్టులను ఆశీర్వదించాలని వేడుకున్నారు. శోభారాణితో పాటు జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్న0 కిషన్ రెడ్డి, భళ్లమూడి సౌమ్యలు అమ్మవార్లను దర్శించుకున్నారు.

# సహకార సంఘం ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అల్లాడి యాదగిరి రావు

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన యాదగిరి రావు..**



ముత్తారం ఫిబ్రవరి ,24 (ప్రజా జ్యోతి) ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగల్ విండో చైర్మన్‌గా అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్‌గా ఏలువాక కొంరయ్యలను శనివారం ఎన్నికయినట్లు డిసిఓ శ్రీమాల, సూపరింటెండెంట్ సువర్ణ, జూనియర్ అసిస్టెంట్ రూప ప్రకటించారు. శుక్రవారం సింగల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం నెగ్గడంతో ఆ స్థానాలు కాలి ఏర్పడ్డాయి. ఈ మేరకు శనివారం ఆ స్థానాలకు ఎన్నిక నిర్వహించారు. మొత్తం మెజారిటీ 7 మంది డైరెక్టర్లు చైర్మన్‌గా అల్లాడి యాదగిరి రావును, వైస్ చైర్మన్‌గా ఏలువాక కొంరయ్యలను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్ ఏలుకా కొంరయ్యలు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగల్ విండో బలోపేతానికి తమసాయశక్తుల కృషి చేస్తామని, సింగల్ విండో పరిధిలో సమస్యలను సత్వర పరిష్కారానికి మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో అవినీతికి తావులేకుండా పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, మండల యూత్ అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, నాయకులు బుచ్చం రావు, తూటి రఫి, కోల విజయ్, తాటిపాముల శంకర్, గూట్ల రవీందర్ తదితరులున్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**పనుల్లో నాణ్యత లోపించకుండా చూసుకోవాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**మెడికల్ కాలేజీ, వసతి గృహాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : మెడికల్ కాలేజీ, వసతి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహాల భవనముల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అవసరమైన ముడిసరుకు తెప్పించాలని, సమయానికి నిర్మాణ పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఆర్డీఓ శ్రీనివాస రావు, మునిసిపల్ కమిషనర్ అనిల్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## బుగ్గారంలో ఆకట్టుకున్న ఎడ్ల బండ్ల పోటీలు

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పోచమ్మ రథోత్సవంలో భాగంగా శనివారం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పాల్గొన్నారు. వారితో పాటు పోచమ్మ ఆలయ కమిటీ చేర్మెన్ మసర్తి నర్సయ్య, వైస్ చేర్మెన్ పరుమల శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు పట్ల పీఆర్టీయూ టీఎస్ హర్షం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) : జీవో ఎంఎస్ నెంబర్ 317 ద్వారా కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల విభజన జరిగిందని, జీవో నెం 317తో ఉపాధ్యాయుల దంపతులకు, స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందిని, ఈ లోపాలను సవరిస్తూ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేయడం హర్షనీయమని పీఆర్టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు యల్లా అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావులు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘం వీలైనంత త్వరగా తన నివేదికను ప్రభుత్వానికి అందజేసి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# గుంజపడుగులో శ్రీను బాబు జన్మదిన వేడుకలు

మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు మంథని మండలం గుంజపడుగు లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఎండి జాఫర్ పాషా ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులవిద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేయగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, మీటుకు రామూర్తిలు స్కెలు పెన్సిల్స్ ఎరైజర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.





## విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయండి

ముస్తాబాద్ , ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గజబీంకర్ చందు హాజరై బూత్ స్థాయి అధ్యక్షుల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ మాట్లాడుతూ మార్చి 2 తేదీన జరిగే విజయ సంకల్ప బస్ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఆఫీస్ బేరర్స్,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,బూత్ అధ్యక్షులు,వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 24: సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్స్ కు, ప్రయాణికులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, o.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాసు, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## గండి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



రుద్రంగి ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): రుద్రంగి మండల శివారు లోని శ్రీ గండి వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిచి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, పచ్చని పైరు పంటలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.వారి వెంట డిసిసి కార్యదర్శి చేలుకల తిరుపతి, మాజీ సర్పంచ్ ప్రబలత మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ. నాయకులు ఎర్రం గంగనర్సయ్య,ఇప్ప మహేష్,తర్రే లింగం,అభిలాష్,అరవింద్,మహిపాల్ సునీల్ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణం

మల్లాపూర్ ఫిబ్రవరి24,ప్రజాజ్యోతి: పచ్చనిచెట్లు ఆహ్లాదకర మైన వాతా వరణం చూడచక్కని కొండపైన వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా ఆలయ అర్చకులు శివకుమార్, ఆలయ కమిటి చైర్మన్ దేవ సురేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. సంగేమ్ శ్రీరాంపూర్ గ్రామం నుండి స్వామివారిని పల్లకిలో గ్రామస్థులు ఉదయం ఆలయానికి చేర్చి,కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం జరిపిస్తారు.అనంతరం స్వామివారిని గంగ స్నానానికి ఆలయ కమిటి సభ్యులు తీసువెళ్లారు. సాయంకాల సమయంలో తిరిగి గ్రామానికి వచ్చే సమయంలో గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ పట్టు వస్త్రాలను పరుస్తూ వాటిపై పడుకుంటూ స్వామివారిని వారిపై నుండి తీసుకువెళ్లే ఆచారం ముందు నుండే



వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు. పాడి పంట బాగుండాలని పండిన పంటలో నుండి ధాన్యం, బియ్యం, పసుపు స్వామివారికి సమర్పించుకుని వారిపై కరుణాకటాక్షాలు చూపాలని కోరుకుంటారు. అలాగే మొక్కుకున్న వారు కోడెలను,మేకలను స్వామివారి ఆలయ ప్రాంగణంలో కట్టేశి



పాడి పశువులు బాగుండాలని కోరుకుంటారు.రత్నాపూర్ గ్రామస్థులతో కలిసి దూర ప్రాంతమైన నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుండి వచ్చిన ప్రజలు నెత్తిన బోనమెత్తి కాలినడకన ఆలయ ప్రాంగణంలో బోనాలు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులు అవుతారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం

**విశేష సంఖ్యలో హాజరైన భక్తులు**

మంథని, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) మంథని పట్టణం లోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాఘ మాసం పౌర్ణమి తిథి రోజున సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఎంతో శ్రేయస్కారం. ప్రతినెలా పౌర్ణమి రోజున ఇక్కడి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున కీర్తిశేషులు మహావాది నరసయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మహావాది సరోజినీ దేవి, సుధీర్, సతీష్, విజయ్ లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు



సాయిబాబా కు హారతి మంత్రపుష్పం అంతరం అభిషేకంఆలయ అర్చకులు వోజ్జల సీతారాం, రామడుగు శ్రీనివాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ – సత్యనారాయణ అన్ని రకాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కుటుంబాల కడుపుకోతకు కారకులు మీరు కావద్దు

**మద్యం సేవించి వాహనం నడిపితే ఇక జైలుకే**




గంభీరావుపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ మద్యం ప్రియులకు హెచ్చరిక చేశారు. ఈమధ్య కాలం ప్రమాదాలు జరుగుతున్న దృశ్య వారు మాట్లాడుతూ. వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వల్ల అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఏటా లక్షాల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. ముఖ్యంగా యువకులు అతివేగంగా వెళ్లి రోడ్డు ప్రమాదాలకుతో కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దు అని అన్నారు.

## పేదరిక నిర్మూలన కై చట్టాలపై అవగాహన సదస్సు

కరీంనగర్, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ క్రీడ పాఠశాల కరీంనగర్ ను సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు భారత రాజ్యాంగం బాల, బాలికలకు కల్పిస్తున్న హక్కుల గురించి, వివిధ చట్టాలకు సంబంధించిన బాధితుల నష్ట పరిహారం, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, బాలికల పై లైంగిక వేధింపుల ను ఎదుర్కోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు గల హక్కులను ఉపయోగించుకోవాలని, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని బహుమతి పొందిన విద్యార్థులతో ముచ్చటించి ప్రపంచ స్థాయికి ఎదగాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీల ప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా విశ్వేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం

**జనసంద్రమైన శివాలయం**

**ఓం నమో శివాయ తో మార్మోగిన ఆలయ ప్రాంగణం**



జమ్మికుంట, ఫిబ్రవరి24(నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వేద పండితులు, మంత్రోచ్చారణలతో వైభవంగా శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం గా వైభవంగా ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.. బొమ్మలగుడి శివాలయం 85 వార్షికోత్సవం లో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం ఆలయ ట్రస్టిలు కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.. భక్తులు స్వామి వారికి కళ్యాణం మహోత్సవం నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు సమర్పించారు.. ఈ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు..అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులకు మహా అన్నదానం చేశారు..

**విద్యార్థినిలు అన్ని రంగాల్లో**

## అభివృద్ధి సాధించాలి



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 24: మహిళా సాధికారిత ఆధ్వర్యంలో శనివారం రాఘవపూర్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కాలేజీలో బేటి బచావో బేటి పడావో గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళలకు,అలాగే బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, సఖి, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ ఆఫ్రా జబీన్, మహిళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

